కథానిక

# "కానోడు"

రచన: శ్రీ రాఘవ

సందె చీకటి దుపర దుపరగా రాలు లోంది. నల్లతుమ్మచెట్టు నీడలో- పచ్చ గడ్డి పనలు నచ్చేలాగు సర్దుకుని. ఒద్దికగా- మోపుని ముప్వాకుతో నడుం కట్టేసి బిగించి- అలాగ్గా నెత్తికెత్తుకుని, తుమ్మ చెట్టు నీడొదిలింది-చింతపూవు మాణిక్యం.

"సింతపూవు మాణిక్యం
సుతారంగ వుంటాది-
ఎంత సూసినా కళ్లు
ఎరగనపే సూర్తాయి....

నల్లతుమ్మసెట్టుగాడ
నన్ను చూసి నవ్వింది,
పువ్వులాగ గుండెనాది
పులకరించి యిరిసింది"-

మునసబుగారి తాటికల్లు సందుల్లోంచి ఎత్తుగా పోసిన మట్టిదిబ్బమీద- కచ్చా పచ్చాగా అడుగులుపడ్డ కాలిబాట వెంట నడచి వస్తున్న మాణిక్యానికి,— గురిచూసి వేసిన బాణంలాగ ఆపోకిరీ పాట కోపాన్ని ఒళ్లు మంటనీ తెప్పిస్తున్నా- తనమీద పసందైన ఓ పాటకట్టి తీరిగ్గా పాడే పోర గాడు ఎవరా ? అని, రవ్వంత మాణిక్యం గున్నమామిడి మొక్కలా నిల్చి. చేలమీదకు చూసింది- ఇంకెవరూ ?

మునసబుగారి మూడో గుంటడు ....! ఉత్త జూలాయి మడిసి !! ఓసారి గంగా నమ్మ తిరణాళ్ళో - చెరుకుగడ నములుతూ - దగ్గిరకొచ్చి - మాణిక్యం ! నీ వంటే నాకు భలేయిట్టం.... నీ ముక్కూ మొకం సూర్తా వుంటే, తస్సాదియ్యా చెరుకు ముక్కలా కరకరా కొరుక్కు తినాలనిపిస్తోందే ! నల్లగా వున్నా.... తుమ్మచెట్టుకూడా నీకు బలాదూరే !... ఇదిగో, చీకటడంగానే... ఓసారి కనిపిద్దూ ! మాటాడాలే !...."

-ఎందుకో తనకు తెలీదు చొరవ చేసు కున్నాడు.... అప్పుడే-

"ఎందుకూ ?" అన్నా నేను. -

"ఓ ముద్దెట్టుకుని.... సిగ్గేస్తోందిలే .... చీకటడనీ... తెలుస్తాదిగా నా సత్తా?...."- అంటూ జనంలోకి దూసుకు పోయాడు గుర్తొచ్చింది. కళ్లముందు - జరుగు తున్నట్టుగా.

"ఇదేం మాయరోగం... చూడశే.... ఎలా పిలుస్తాడో తస్సికూడా ! చేయ చాపుతూ.... ముంజికాయలు ఓ పక్క తింటూ...."

మాణిక్యం వెళ్లగూడదనుకుంది.

అట్టే - చూస్తోంది....

"రాయ్.... ఓ.... మాణిక్యం....

ముంజెలు తిందూగాని ..."

మునసబుగారబ్బాయి జతగాళ్లలో ఓడు కేకేసిందు.... చేతులూపుతూ.

"నీ జిమ్మడ.... నీ నోరడ.... నీకేం పోయేకాలం... పట్టపగలు రమ్మని చేతు లూపులావ్.... ఆయనకేం మునసబుగారి బుల్లోడు.... ఏంసేసినా గాల్లో పోద్ది .... వెళ్లినా నాదే తంట, ఎల్లకపోయిన నాదే. ఎధవమేళం... మాయదారిగోల..." లోలో పల తిట్టిపోస్తున్నా, మాణిక్యానికి ముంజి కాయలమీద పల్లెటూరి భ్రాంతి పిచ్చగా పుట్టసాగింది...

"రాయే అంటే రాయేమే ! మహా విక్ష పోతావు.... మునసబుగారబ్బాయి పిలుస్తా వుంటే లెక్కలేదేంటే ! ... కోపం వచ్చిం దంటే మా చెడ్డ మనిషి.... తెల్సా" — ఓడొచ్చి, మునసబుగారబ్బాయి తరపున మాణిక్యాన్ని దూకలేసి, వెంటతీసికెళ్లాడు.. వెడుతూ - వెడుతూ నెత్తిమీద మోపుని ఓ రాడి మొదట్లో గిరవాటేసి, వచ్చినోడి వెన కాలే... వచ్చినోడి దగ్గరకెళ్ళే, నాపసాని లాగా - నడవసాగింది మాణిక్యం....

మునసబుగారబ్బాయిదగ్గరకు చేరుతున్న కొద్దీ, పచ్చగడ్డి మోపుకోసం ముప్వాకు కోసం, వెళ్ళేటప్పుడు, బీట్లో పూలపరికె టికీ, కలనేత జాకెట్టుకీ గుచ్చుకున్న పిపురుముళ్లు - ఎక్కడో ఇంకా దాగి. చురుకు - చురుకు మని పులకరింతల్లా - పొడుచుకో సాగినై....

"అట్టా నక్కి నక్కి నడుస్తా వేందే ! ఝుమాయించి అడుగెయ్యాలిగాని.... ఎరగ నోడుకాడ సిగ్గుగానీ, యీడెందుకే !"-తీసి కెళ్ళేవాడు పూరికేపోడుగదా ! మధ్యమధ్యా యిలాటి మాటలనటంతో మాణిక్యం అడు గులు మరీ అల్లాబిల్లి తిరగసాగినై....

గట్లూ - ఓ చిన్న పంటకాలువా దాటాక మునసబుగారబ్బాయి వున్నచోటుకిచేరారు..

మాణిక్యం.... ఓ చిలకొయ్యకు తగి లించిన పూలచొక్కా, పరికిణీలాగా ఓ తాడిచెట్టుకు జారగిలబడి, వ్యత్యస్తపాదార వింద య్యె కాసేపు వుంది....

అట్టా మేం తినే ముంజెల్ని చూస్తో లెక్కట్టుకోపోతే, నువ్వూ ఓ పట్టు పట్ట రాదూ—ఓగెల పడతోసుకుని.... ఒరేయ్.. సుబ్బిగా ! అదరిన గెల దాని ముందుకు తోయిరా !... ఇదిగో - కొడవలి... ఇక లగాయించు...." - అంటూ మునసబుగా రబ్బాయి, ఓ చిన్న కొడవలిని - మెల్లిగా మాణిక్యం ముందుకి - తోశాడు.

ఎందుకో ఓసారి మాణిక్యం వెనక్కి తిరిగి, తనొచ్చిన దారిని వెతుక్కుంటూ చూస్తోంది - ....

"నీ గడ్డిమోపు ఓడూ దొబ్బుకెళ్లడ్లే ! ఆడే వుంటంది...ముందు ముంజికాయల్ని తినాశే ! మాతోపాటు ఎనక పెట్టాగాని.... అంతగా ఒక్కదానికి భయం సస్తే !"



-గబుక్కున తలని తిప్పుకుంది మాణిక్యం - మునసబుగారబ్బాయి అన్న మాటలకి - మెల్లిగా — కూచుంది.... గేలని కొడవలి వాటంకి సూటీగా లాక్కుంది... మచ్చికలమీద లాగిపెట్టి ఓ దెబ్బేసింది.... దొల్లుకుంటూ ముంజికాయలు నేలపైకిజారు కొచ్చాయి.

"నీ జబ్బ బలం మా గట్టిదేనే మాణిక్యం! దెబ్బకి, ముచ్చికలూడి కాయలన్నీ కాళ్లముందుకు పడ్డాయి...."-

మునసబుగారబ్బాయి, ఓ దొరా నవ్వు విసురుతూ- అన్నాడు.

చింతపూవు మాణిక్యం ఒళ్లు జలదరింపుతో- పులుపెక్కింది....

"నువ్వు మాత్రం తక్కువోడివేటి? మూత్రానికి సిన్నోడిలాగుంటావేగానీ, మాట యిసురుమాత్రం మా చిలిపిగా వుంటాది.... లెద్దనుకోకు—

"ఎట్ట గెట్టా?"- మునసబుగారి పోరడు ఓ లేత ముంజకాయ జుర్రుతూ—అడిగిండు

"ఆ యేళ గంగానమ్మ జాతరకొచ్చి ఏం కూసావో గెప్తి లేదా? మర్చానను కున్నావేమిటి.. మా చిలిపోడివి"

"కాబట్టేనే మాణిక్యం ముద్దడిగా"!- తలోకాయ జుర్రుకులింటున్న మునసబు గారబ్బాయి మరావుర్రాళ్లు ఆ మాటనే సరికి, బండి జల్ల బిల్లుల్లా గొల్లున నవ్వేశారు.

మాణిక్యం ముఖం డాగుపడ్డ, ముంజికాయ బెరడైంది.

"ఇందుకేటిరా! సుబ్బిగా! నన్ను యీడకి తోడేసుకొచ్చింది... మీరంతా ఇరగబడి నవ్వి నన్ను యాళన చేత్తారు గందూ! రేపు మా యింటికి రా పచ్చగడ్డి పనకి.... అప్పుడు చెప్తా నీ యవారం! ఏందో! నువ్వూకూడా ఆ యెధవ మాటలకి నవ్వుతావుగందూ"

"ఎధవ" అనేసరికి తన మాటనే అంటోందని మునసబుగారబ్బాయికి చిరుకోపం రివ్వున లేచి -

"మాణిక్యం... నా ది ఎధవ మాటల్ సరేగానీ... యీసారి ఈడొంకలో ఒంటరిగా కనబడు చెపుతా! నీ నల్ల బుగ్గలు చెరుకుగడ కొరికినట్టు. కొరక్కపోతే. నా పేరు బసవయ్యే కాదు.... నేను మునసబుగారి బుల్లోడ్నే కాదు... గెప్తికి వుంచుకో! మాణిక్యం" - అంటూ తన మురాకిడనుంచి, లేపుకుని బసవయ్య కాలవగట్టుకి దారితీశాడు..."

మాణిక్యానికి శివమెత్తింది... పోతున్న పోరగాళ్లని చూస్తూ -

"ఒంటరిగా కనిపిత్తే ఏం చేత్తావేంటి? బుగ్గలు కొరుకుతాడంట మొగోడు....వూరుకుంటానేంటి? పమిట చెంగుకి కిట్టేసి, పెద్ద మునసబుగారింటికి కిబురంపిత్తా! నా సంగతి తెలవదు కాబోలు.."

-బసవయ్య వెడుతూ-వెడుతూ-ముతాతో గబుక్కున ఆగి, మాణిక్యం మాటల్ని వింటూ - మిగతావాళ్లనికూడ వినమన్నాడు.

అందరూ విన్నారు...

"ఎలాగైనా నిన్ను ముద్దెట్టుకు తీరతానే మాణిక్యం!.... చుస్కో నా తడాఖా"-బసవయ్య విసురుగా అనేసేడు .. మురామురా పెద్దపెట్టున నవ్వేసింది. మాణిక్యానికి, ఒళ్లు కింపరిమెత్తి "ధూత్తేరి... యీడకు రావడమే బుద్ధిగడ్డి మేసింది... ధూత్..." చరాలున్న వెనక్కి మళ్లి, రాటి మొదటున్న గడ్డిమోపుని నెత్తినేసుకుని, కొంపకు చేరుకుంది...

చీకటి - చింతపూవు మాణిక్యం రంగు పూసుకుని రాలుతోంది -

## 2

ఎప్పుడో?.... దాదాపు అయిదు సంవత్సరాల క్రిందట జరిగిన సంఘటన ఒక్కసారి - యీనాటి చింతపూవు మాణిక్యానికి- గెప్తి కొచ్చింది-

ఈ అయిదు సంవత్సరాల కాలంలో ఎన్నో మార్పులు తన బ్రతుక్కి కల్గినయి.

మునసబుగారబ్బాయి బసవయ్య అన్న మాట ప్రకారం ఓసారి, చింతల తోపులోంచి, పుల్లలు యేరుకొస్తుంటే, అదాటున తారసపడి, పూలవోణి చెంగు పుచ్చుకు ఆపి, ఎదట నిలేశాడు-

తెల్లబోయి, బిత్తర చూపులు చూస్తో-




"ఏం పనిది?"- అంది....

నీకెంత సిగ్గే.... నల్ల తుమ్మవైనా?" బసవయ్య అన్నాడు.

"ఏం మాటలవ్వి పోకిరిగా? ముందు నా చెంగొదులు... ఓరైనా చూసారంటే మనిద్దిరిదేదో యవారం వుందని పుకారు పుట్టిస్తారు.... కాస్త దూరంగా నిలోస్తె రాదూ! మీది మీది కొత్తేగానీ, మాట రాదేంటె నోటంట .... మా మంచోడివేనయ్యో! బసవయ్యో!"

తనిలా అంది - వెనక్కి జరుగుతూ...

"నువ్వంటే నాకెంత యిట్టమో! చెప్పలేనే మాణిక్యం...."

"ఎందుకేంటి" - తెలీక అడిగింది....

"నీ మొగం చూత్తూ వుండాలని పిత్తాది. నీకటడంగానే... నీదగ్గరుండాలని మనసపుద్ది.. యెనవ కోరికలతో - నిన్ను తబ్బుకోలేక సతమతమై సస్తా వున్నానుకో!"

"మీరు గొప్పోరుగా!"

"నీక్కాదూ!"

శ్రీ యోగాశ్రమము
వా త్రై రు

డాక్టర్లకు సాధ్యముగాక వదలి వేయబడిన అన్ని వ్యాధులకు, చికిత్స చేయబడును. కుష్టు, బొల్లి, క్షయ, పిచ్చి వ్యాధిగ్రస్తులు, సంతానము లేనివారు, నపుంసకులు జీవితానందము కొరకు శ్రీ యోగిగారితో సంప్రదించుడు.

వివరములు కోరువారు 12 అణాలు పంపిన ఆశ్రమ నివేదిక పంపబడును.

## రాళ్లలో రాగాలాపన

( 17వ పేజీ తరువాయి)

పంలోని సంగీత స్థంభములు, అచ్చటి శిల్పములు. ఆనాటి హిందూ విజ్ఞానానికి పేరువడ్డది విజయనగర సౌభాగ్యం. అన్ని కళలకు సరస్వతీ నిలయం, విజయనగర సామ్రాజ్యం. కళ, ఐశ్వర్యం, నైపుణ్యము సౌఖ్యం, నిరవధిగా ఆంధ్ర సరస్వతి అరచేతి భాగ్యములై దేదీప్యమానంగా ప్రజ్వరిల్లిన హంపీ విజయనగరంలో నేడు

"శిలలు ద్రవించి యేడ్చినవి జీర్ణములైనవి
తుంగభద్రలో
పలుగుడి గోపురంబులు సభాస్థలులైనవి
కొండముచ్చు గుం
పులకు చరిత్రలో మునిగి పోయిన దాంధ్ర
వసుంధరాధిపో
జ్జ్వల విజయ ప్రతాప రభసం బొక స్వప్న
కథా విశేషమై"

---

## కానోడు

(15 వ పేజీ తరువాయి)

"నువ్వు పెళ్లిచేసుకోకుండానే యిట్టా వయ్యా వెందుకని.... నేను రాలేదనేగా!"

"కాదు.... నువ్వుఅన్నమాటలకి బుద్ధొచ్చింది.... ఒకప్పుడు.... నిన్ను ముద్దుగా-ముచ్చటగా కోరాను.... పెళ్లిచేసుకుంటా నని. చేసుకుని భర్తతో కాపురం చేసుకున్నావ్....కర్మకాలి, ఆ యెధవనాయాలు చచ్చిండు.... కొంతకాలం కాపురం ఎలగబెట్టడంతో - సగం సుఖపడ్డావు.... నాకేదీ లేదు.... అన్నీవున్నాయనుకున్నా... మళ్ళీ నన్ను రెచ్చగొట్టి, అక్కర్లేదు అన్నాడి దగ్గర కొచ్చి, కావాలని కోరుతున్నట్టువుంది.... నీ యవారం.... నువ్వు యెంత గింజుకున్నా... నేను నీకు దక్క తల్చలేదు.... ఒకప్పుడు అక్కర్లేకపోయాను... ఇప్పుడు కావాల్సి వచ్చానుగదూ! కానీ. నువ్వు అప్పుడు కావాల్సి వచ్చావు.... ఇప్పుడు అక్కర్లేదు....

నా మాటకి ఇలువ యివ్వలేని దానికి - నేనెందుకు ఒప్పుకోవాలి.... అయినా, నీ సొత్తు నేనేం కావాలని కబురంప లేదే...

ఎంగిలిపడ్డ ఇస్తరి - ఓటుకొట్టాలి .... గొప్పోళ్లకి - గొప్పరేహావాలి.... ఇకెప్పుడూ యిలాంటి యెధవ పెషారెయ్యకు.... బుద్ధిగలిగి - మళ్ళీ మనువుని కట్టుకో! లేకపోతే... ఊరు.... వాడు కొంటుంది.... జాగ్రత్త....

చింతపూవు మాణిక్యం... బసవయ్య మాటలకి నివ్వెరపోయి - నీరసించిపోయింది.

"నువ్వా కానోడువయ్యా వేం! బసవయ్యా! యీ ఒక్కరాత్రి!.... మాట దక్కిస్తావని వచ్చా! ఇంత సిన్న చూపు విసరుతావా!"

- మాణిక్యం కళ్లనీళ్ళు పెట్టుకుంది.... మెల్లిగా - దగ్గరికివెళ్ళి భుజాలు పట్టుకుని, బసవయ్య - మాణిక్యాన్ని వామిచాటుకి తీసుకెళ్లాడు —— ....

వెన్నెల వామిచాటుకి జరుగుతోంది.

---

## ఆకాశవాణి

(19 పేజీ తరువాయి)

బళ్ళారి రాఘవాచార్యులవారి నటనకీ, బైసికిల్ థీవ్, యూకివారిస్ మొదలైన సినీమాల్లోని టెక్నిక్‌కి అలవాటుపడ్డ ప్రజాభిరుచి 9-30 కు శివుడూ పార్వతీ నీ మీద కుంకం ఎక్కడిది వలిగిపోయావేం" అని పోట్లాడుకోవడం విని ఆనందించలేకపోవచ్చు.

అక్టోబరు 13 రాత్రి 9-30 శ్రీ బందా కనకలింగేశ్వరరావు రచించిన సర్కారు ఉత్తరం నాటికను విజయవాడ కేంద్రం ప్రసారం చేసింది. ప్రైజ్ బాండ్ల ప్రచారానికి సంబంధించిన ఈ నాటికలోని వివరణ సరికాదు. 5 రూపాయల ప్రైజ్ బాండుకు 7,500 మొదటి బహుమతి రావచ్చుగాని అది వచ్చినట్లు ఎవరంతట వారు తెలుసుకోవలసిందేగానీ సర్కారుల కోటాలో ఆడబోట్ల దాన్తాలూకు పత్రాలో ఎట్టిపరిస్థితులలోనూ రావు. బాండు మీద కొన్నవారి పేరుండదు. ఇవి కరెన్సీలా చెలామణీ అవుతాయి. నాటకంకోసం అని తప్పుడు వివరాలివ్వాల్సిన పనిలేదు ఇలాటి నాటికలకు సరియైన వివరాలతో నాటకం సమకూర్చాలి.

అక్టోబరు 14 రాత్రి 9-15 కు నాటక కళా ప్రపూర్ణ పద్మశ్రీ స్థానం నరసింహారావుగారి రచన "నాటకరంగలక్ష్యం" అనే రూపకం వినిపించారు. ఇదే పేరుతోగాని మరోపేరుతోగాని ఈ శీర్షికక్రింద "నాటక శిల్పాన్ని" రూపకాలతో పొందుపరచి వినిపిస్తారని లోస్తోంది. శుభం. ఇవి జేతాహిక నటులకూ, సమాజాలకేకాక ప్రేక్షకులకు శ్రోతలకు కూడా బాగా ఉపయోగపడవచ్చు. మంచి ప్రయత్నం మధ్యలో విరమించకుండా కొనసాగిస్తారని ఆశిస్తున్నాను.

———o———

